# 4. కాళేశ్వరం

**కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

- బొమ్మలో ఏమేమి కనపడుతున్నాయి?
- ఇవి ఎక్కడ ఉన్నాయి?
- మీరు వీటిని ఎప్పుడైనా వెళ్ళి చూసి వచ్చారా? ఎందుకు చూడాలి?



**విద్యార్థులకు సూచనలు**

- పాఠంలోని బొమ్మలు చూడండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా **'పదాలు-అర్థాలు'** అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA

తెలంగాణ సంస్కృతికి, చరిత్రకు పేరుపొందిన రాష్ట్రం. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ప్రసిద్ధ ఆలయాలు ఉన్నాయి.

ఉమ్మడి తెలుగు రాష్ట్రాన్ని త్రిలింగ దేశం అని పిలిచేవారు. అంటే మూడు లింగాల మధ్య ఉన్న ప్రదేశం అని అర్థం. ఆ మూడు లింగాలున్న స్థలాలలో ఒకటి మన తెలంగాణ రాష్ట్రంలోని కాళేశ్వరం.

ఈ కాళేశ్వర క్షేత్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండల కేంద్రానికి 16 కిలోమీటర్ల దూరంలో ఉంది. గోదావరి, ప్రాణహిత నదులు ప్రవహిస్తూవచ్చి కాళేశ్వరం వద్ద సంగమిస్తాయి. అక్కడే సరస్వతి నది అంతర్వాహినిగా వాటికి కలుస్తుందని చెప్తుతారు. ఈ విధంగా ఒకేచోట మూడు నదులు కలువడాన్ని త్రివేణి సంగమం అంటారు. అందుకే కాళేశ్వరం పవిత్రమైన తీర్థంగా, క్షేత్రంగా ప్రసిద్ధిచెందింది.



కాళేశ్వరంలో ఒకే పానవట్టంపై రెండు శివలింగాలు ఉండటం ప్రత్యేకత. వీటిలో ముక్తీశ్వర లింగం మొదటిది. శివుని ఆజ్ఞతో యముడు ప్రతిష్ఠించిన మరో లింగమే కాళేశ్వరుడు. ముక్తీశ్వర లింగానికి రెండు ముక్కు రంధ్రాలు ఉన్నాయి.

ముక్తీశ్వర లింగం మీద ఎన్ని నీళ్ళుపోసినా అవి బయటకురావు. ఆ లింగంపైన రెండు రంధ్రాలు ఉంటాయి. ఆ రంధ్రాల ద్వారా నీళ్ళు త్రివేణి సంగమంలో కలుస్తాయని ప్రతీతి. ఇక్కడ మొదట కాళేశ్వరుని పూజించి ముక్తీశ్వరుని పూజించాలని చెపుతారు. ఇక్కడ పార్వతి అమ్మవారికి శుభానందాదేవి అని పేరు. అమ్మవారిని దర్శించుకుంటే అన్నీ శుభాలే కలుగుతాయని భక్తుల నమ్మకం. ఇక్కడ మహాశివరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా జరుగుతాయి. స్థానికులతో సహా మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నుంచి భక్తులు వచ్చి స్వామిని దర్శించుకుంటారు.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

మన దేశంలోని ప్రసిద్ధ సరస్వతీ ఆలయాలలో కాళేశ్వరంలోని ప్రౌఢ (మహా) సరస్వతీ ఆలయం కూడా ఒకటి. ఇక్కడి సూర్యదేవాలయం కూడా చాలా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయానికి పడమటివైపు ఒక కిలోమీటర్ దూరంలో అడవిలో ఆది ముక్తీశ్వర ఆలయం ఉన్నది. ఈ గుడి దగ్గర సహజమైన విభూతిరాళ్ళు దొరుకుతాయి.



తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం సమీపంలోని కన్నేపల్లి అనే ఊరి దగ్గర ప్రపంచంలోనే అత్యద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. ఈ ప్రాజెక్టువల్ల నలభైఐదు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది.



ఒకవైపు భక్తి, ఇంకొకవైపు సాంకేతిక విజ్ఞానంతో, విహార ప్రాంతంగా విలసిల్లుతున్నది కాళేశ్వరం. కాళేశ్వరం వెళ్ళడానికి కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ నుండి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులను నడుపుతోంది. భక్తినీ, ముక్తినీ, ఆహ్లాదాన్నీ, విజ్ఞానాన్నీ, సాగునీటిని అందించే కాళేశ్వరం మన రాష్ట్రంలో ఉండటం మనకెంతో గర్వకారణం.

SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) కాళేశ్వరం క్షేత్రం గురించి సొంతమాటల్లో చెప్పండి.

ఆ) మీకు తెలిసిన ఒక పుణ్యక్షేత్రం గురించి చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) పాఠం చదువండి. కింది విషయాలు ఏ పేరాలో ఉన్నవో వివరాలు పట్టికలో రాయండి.

| విషయం | విషయం ఉన్న పేరా సంఖ్య |
|---|---|
| త్రిలింగదేశమని పిలువడానికిగల కారణం | |
| త్రివేణీ సంగమం | |
| పానవట్టం గురించి | |
| విభూతి రాళ్ళ గురించి | |
| కాళేశ్వరం ప్రాజెక్టు | |

ఆ) కింది పేరా చదువండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను రాయండి.

మన రాష్ట్రంలోని మరొక ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ. ఇది రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్నది. ఈ క్షేత్రంలోని దేవుడు శ్రీ రాజరాజేశ్వరస్వామి. అంతే కాకుండా అతిపురాతనమైన భీమేశ్వరాలయం, సమీపంలోనే బద్దిపోచమ్మ గుడి కూడా ఉంది. ఈ క్షేత్రంలో ఇతర మొక్కులతోపాటు, కోడె మొక్కు చెల్లించడం అనేది విశేషంగా భావిస్తారు. దేవాలయ ప్రాంగణంలో 400 ఏళ్ళనాటి మసీదు కూడా ఉంది. మతసామరస్యానికి ఇది ఒక ప్రతీక అని చెప్పుకోవచ్చు.

1) వేములవాడ క్షేత్రంలోని దేవుడు ఎవరు?

_______________

2) మతసామరస్యానికి ప్రతీకగా నిలిచినది ఏమిటి?

_______________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

3) ఈ క్షేత్రం ఏ జిల్లాలో ఉన్నది?

4) రాజన్నకు ఎలాంటి మొక్కులు చెల్లిస్తారు?

5) ఇక్కడ ఉన్న ఇతర ఆలయాలు ఏవి?

## III సొంతంగా రాయడం

అ) కాళేశ్వరం క్షేత్రంలోని ప్రత్యేకతలను రాయండి.

ఆ) నదీజలాలు పవిత్రమని తెలుసుకున్నాం కదా! మరి నదీతీరాలకు వెళ్ళినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సొంతమాటలలో రాయండి.

## IV సృజనాత్మకత

అ) గుట్టల పక్కన నదీప్రవాహం, పడవలు, చెట్లు, సూర్యుడు, ఎగిరే పక్షులు, పంటపొలాలు ఉండే విధంగా చిత్రం గీయండి. రంగులు వేసి ఆ చిత్రం గురించి రాయండి.

## V పదజాలం

అ) కింది పదాలతో సొంతవాక్యాలను రాయండి.

ఉదా: శ్రేష్ఠమైనది = అన్ని దానాలలో కెల్లా విద్యాదానం శ్రేష్ఠమైనది.

1) ఆలయం =

2) విశ్వాసం =

3) ప్రత్యేకత =

4) ప్రతీతి =

5) సహజం =

SCERT TELANGANA

ఆ) కింది పదాల వరుసలో వేరుగా ఉన్న పదానికి '○' చుట్టండి.

1) కృష్ణా, తుంగభద్ర, నాగార్జునసాగర్, గోదావరి

2) హైదరాబాదు, నిజామాబాదు, ఆదిలాబాదు, కాళేశ్వరం

3) చెరువు, కుంట, నది, బావి

4) ఆకాశం, నక్షత్రం, చంద్రుడు, భూమి

ఇ) కింద ఇచ్చిన పదం చివరి అక్షరంతో మొదలయ్యే పదాలను రాయండి.

ఉదా: పనస సవరం రంపం ________

________ ________ ________ ________

## VI భాషను గురించి తెలుసుకుందాం

అ) కింద ఇచ్చిన పదాలలో అచ్చులతో మొదలయ్యే పదాలు, హల్లులతో మొదలయ్యే పదాలను వేరుచేసి రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఎలుక | పలక | ఉష | తబల | ఆట |
| మడత | ఈక | సవరం | ఓడ | దండ |

| అచ్చులతో వచ్చే పదాలు | హల్లులతో వచ్చే పదాలు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |

ఆ) కింది పదాలలో ఎక్కడ దీర్ఘాక్షరాలు ఉండాలో గుర్తించండి. వాటిని సరిచేసి రాయండి.

1) నిరజ ________ 6) మెక ________

2) పులు ________ 7) ముకుడు ________

3) చెప ________ 8) కకర ________

4) దొమ ________ 9) విరుడు ________

5) కకి ________ 10) దరం ________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

### ఇ) కింది పదాలు చదువండి. వీటిలో ఒత్తు అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| మగ్గము | బస్సు | కొయ్య | లక్క | జున్ను |
| ధర్మము | కాళేశ్వరం | ఆహ్లాదం | సర్పము | పొగడ్త |

### ఈ) కింది పదాలను స్పష్టంగా చదువండి. ఒత్తులు ఉన్న అక్షరాలను పలుకండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| శాస్త్రం | రాష్ట్రం | జ్యోత్స్న | ఈర్ష్య | సామర్థ్యం | సత్త్వం |
| స్త్రం | ష్ట్రం | త్స్న | ర్ష్య | ర్థ్య | త్త్వ |

పై అక్షరాలు చూశారు కదా! ఇక్కడ ఒక హల్లుకు రెండు హల్లుల ఒత్తులు చేరాయి. ఇట్లా ఒక హల్లుకు రెండు ఒత్తులు చేరితే వాటిని "సంశ్లేష" అక్షరాలు అంటారు.

### ఉ) కింది పట్టికలో ఉన్న ద్విత్వ, సంయుక్త, సంశ్లేష అక్షరాల పదాలను గుర్తించి, వేరుచేసి రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| కర్మ | ఎద్దు | సున్నం | హస్తం | కర్పూరం |
| స్త్రీ | వర్షం | శాస్త్రం | నల్లి | జ్యోత్స్న |
| సామర్థ్యం | రెప్ప | అత్త | ఈర్ష్య | సూర్యుడు |
| అగస్త్యుడు | దర్శనం | రాట్నం | పచ్చిక | సత్త్వం |
| అస్త్రం | తత్త్వం | వస్త్రం | సంస్కృతం | ఇస్త్రి |

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు | సంశ్లేషాక్షర పదాలు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| [redacted] | | |

SCERT TELANGANA

## VII ప్రాజెక్టుపని

తెలంగాణలోని దర్శనీయ స్థలాల పట్టికను తయారుచేయండి. తరగతి గదిలో ప్రదర్శించండి.

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | పుణ్యక్షేత్రం గురించి చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | పాఠం చదివి వివరాలు పట్టికలో రాయగలను. పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 3) | క్షేత్రంలోని ప్రత్యేకతలను, నదీ ప్రాంతాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను రాయగలను. | ఔను / కాదు |
| 4) | చిత్రం గీసి, రంగులు వేసి, దాని గురించి రాయగలను. | ఔను / కాదు |
| 5) | పదాలతో సొంతవాక్యాలు రాయగలను. | ఔను / కాదు |
| 6) | ద్విత్వ, సంయుక్త, సంశ్లేష పదాలను గుర్తించగలను. | ఔను / కాదు |

SCERT TELANGANA

### సూక్తి

మనిషికి చదువు, సంస్కారం, సభ్యత నేర్పే 'బడి' ఎంత కీలకమో, ఆధ్యాత్మికతను, పుణ్యాన్ని అందించే 'గుడి' అంతే కీలకం.

– స్వామి వివేకానంద


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22